సాక్షి నంద్యాల

బుధవారం ; 21 ; జూన్ ; 2023



నందీశ్వరునికి పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలమహాక్షేత్రంలో శనగల బసవన్నగా పేరుపొందిన నందీశ్వరుడికి, శ్రీబయలువీరభద్ర స్వామికి మంగళవారం ఆలయాధికారులు పూజలు నిర్వహించారు.



మహానందిలో భక్తుల సందడి

మహానంది: మహానంది ఆలయంలో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. కోనేర్లలో పలువురు పుణ్యస్నానాలు ఆచరించి మహానందీశ్వరుడిని దర్శించుకున్నారు.



సుంకేసులలో 1.152 టీఎంసీల నీరు

గూడూరు: సుంకేసుల జలాశయంలో 1.152 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ నుంచి ఇన్‌ఫ్లో లేకపోవడంతో కేసీ కెనాల్‌కు నీటి విడుదలను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

పర్యాటకులకు వాహన సౌకర్యం

నంద్యాల(అర్బన్): జిల్లాలో పర్యాటక ప్రదేశాలకు సందర్శనకు వాహన సౌకర్యం కల్పించనున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన పర్యాటకులు ముందుగానే బుకింగ్ చేసుకోవచ్చునన్నారు. టూర్ ప్యాకేజీ కింద శ్రీశైలం, సంగమేశ్వరం, కొత్తపల్లి కొలను భారతి టెంపుల్, వైఎస్సార్ స్మృతివనం, మహానంది, నవనందులు, సర్వనరసింహస్వామి దేవస్థానం, అహోబిలం, బెలుం గుహలు, యాగంటి, నందవరం, కొత్తూరు సుబ్రమణ్యేశ్వర దేవస్థానం, మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి, గండికోట, ఏకో టూరిజం పచ్చర్ల, బైర్లూటి, రోళ్లపాడు, వన్యప్రాణుల అభయారణ్యం తదితర పర్యాటక ప్రదేశాలకు వాహన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. పూర్తి వివరాలకు 79950 87089 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

సర్కారు బడి పిలుస్తోంది




వెంగళాంపల్లిలో చాటింపు వేస్తున్న దృశ్యం

ప్యాపిలి: ' ఇందుమూలంగా యావన్మంది గ్రామ ప్రజలకు తెలియజేయడం ఏమనగా.. మన ఊరిలోని సర్కారు బడిలో ఇంగ్లిష్ మీడియం అమలు చేస్తున్నారు. జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, అమ్మ ఒడి వంటి అనేక పథకాలు విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నారు. కావున ప్రతి ఒక్కరూ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండహో ' అంటూ ప్యాపిలి మండలం వెంగళాంపల్లిలో చాటింపు వేశారు. స్థానికంగా ఉన్న రెండు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఇలా వినూత్నంగా మంగళవారం దండోరా వేయించారు. ప్రభుత్వ బడిలో లభించే విద్యతో పాటు అమలు అవుతున్న పథకాల గురించి అవగాహన కల్పించడంపై గ్రామస్తులు ఉపాధ్యాయులను అభినందించారు. పైసా ఖర్చులేకుండా సకల సౌకర్యాలతో విద్యనందించే సర్కారు బడిలోనే తమ పిల్లలను చేర్పిస్తామని ఈ సందర్భంగా పలువురి తల్లిదండ్రులు చెప్పారు.

పొదుపులో నుంచే రుణాలు

శిరివెళ్ల: ఇక నుంచి పొదుపు మహిళలకు వారి పొదుపు ఖాతాల్లో నుంచి రుణాలు మంజూరవుతాయని వైఎస్సార్ కాంతి పథం ఏపీఎం దానం తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యేవని చెప్పారు. ఆళ్లగడ్డ క్లస్టర్ పరిధిలోని 5,443 సంఘాల్లో రూ. 50.53 కోట్ల పొదుపు మొత్తం ఉందన్నారు. అవసరమైన వారు సంఘం తీర్మానం ద్వారా రుణం పొందవచ్చునన్నారు. ప్రతి పొదుపు మహిళ స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు రుణం మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల వారు యూనిట్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీ నిర్మాణాలను పూర్తి చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ

కర్నూలు(అర్బన్): జిల్లాలో వివిధ దశల్లో కొనసాగుతున్న సాలీడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ (ఎస్‌డబ్ల్యూపీసీ) నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి టి. నాగరాజునాయుడు ఆదేశించారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మొత్తం 484 గ్రామ పంచాయతీల్లో ఈ షెడ్లు నిర్మిస్తుండగా, ఇప్పటికే 321 పూర్తి అయ్యాయని, ఓర్వకల్‌లో షెడ్డు రిపేరీలో ఉండగా, 12 ప్రాంతాల్లో ఇంకా నిర్మాణాలు ప్రారంభించలేదన్నారు. 32 రూఫ్ లెవెల్‌లో ఉండగా, మిగిలినవి వేర్వేరు దశల్లో కొనసాగుతున్నాయన్నారు. త్వరలో సెంట్రల్ టీం జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పర్యటించనుందని ఇందుకు 2 వేల జనాభా, 2 వేల నుంచి 5 వేల లోపు జనాభా, ఆపై జనాభా ఉన్న గ్రామ పంచాయతీలను ఐదైదు చొప్పున 15 గుర్తించాల్సి ఉందన్నారు. గుర్తించిన వాటిల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు పారామీటర్స్ మేరకు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఈఓఆర్‌డీ, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఆపసో'పాలు'



కల్లూరు మండలం తడకనపల్లిలోని పశువుల హాస్టల్‌లోని పాడిపశువులు

సగానికి పైగా తగ్గిన పాల ఉత్పత్తి



ఈ చిత్రంలోని వ్యక్తి పేరు వెంకటేశ్వరరెడ్డి. వెల్దుర్తి మండలం మల్లెపల్లి గ్రామ సర్పంచ్. ఎస్‌బీఐలో ఏజీఎంగా పనిచేసి 2018లో పదవీ విరమణ పొందారు. గ్రామానికి సర్పంచ్‌గా ఉన్నా వ్యవసాయం, పాడిని ఆధారంగా పెట్టుకున్నారు. గ్రేడెడ్ ముర్రా గేదెలు 30 ఉన్నాయి. పచ్చిమేత, నీళ్లు పుష్కలంగా ఉన్న సమయంలో రోజుకు 150 లీటర్ల పాలు ఉత్పత్తి అయ్యేవి. వేసవిలో పచ్చిమేత తగినంత లేకపోవడం, నీటి సమస్య, ఎండల తీవ్రత తదితర కారణాలతో మార్చి నుంచి పాల ఉత్పత్తి బాగా తగ్గుతోంది. ఇప్పుడు 80 నుంచి 85 లీటర్ల పాలు మాత్రమే ఉత్పత్తి అవుతుండటం గమనార్హం.

పాల దిగుబడిపై వేసవి ప్రభావం

- పచ్చి మేత కొరతతో పాటు నీటి సమస్య
- ప్రతి ఒక్కరికీ రోజుకు 250 ఎంఎల్ పాలు అవసరం
- సాధారణ రోజుల్లో ఉత్పత్తి 10.50 లక్షల లీటర్లు
- వేసవిలో 50 శాతం వరకు పడిపోయిన ఉత్పత్తి
- ప్రస్తుతం మార్కెట్‌లో 40 శాతం పాలు పౌడితోనే తయారీ
- జూలై నెల చివరి వరకు ఇదే పరిస్థితి
- 400 టన్నుల దాణామృతం కేటాయించిన ప్రభుత్వం

కర్నూలు(అగ్రికల్చర్): వేసవి ముగిసినా.. ఈ నెలలో పక్షం రోజులు గడిచిపోయినా భానుడు భగ్గుమంటూనే ఉన్నాడు. ఈ పరిస్థితి పాడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పచ్చిమేత కొరతకు నీటి సమస్య తోడు కావడంతో జిల్లాలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో కొంతమంది డెయిరీల నిర్వాహకులు కొరతను అధిగమించేందుకు పాల పౌడిని ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్న పాలల్లో 40–50 శాతం పాలపౌడితోనే తయారవుతున్నట్లు తెలుస్తోంది. ఇండియన్ మెడికల్ రీసెర్చ్ ప్రకారం ప్రతి ఒక్కరూ రోజుకు 250 ఎంఎల్ పాలు తీసుకోవాలి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో



పాలు పోస్తున్న దృశ్యం

47లక్షల జనాభా ఉంది. అంటే జిల్లాకు 11.75 లక్షల లీటర్ల పాలు అవసరం. అయితే ప్రస్తుతం జిల్లాలో రోజుకు సగటున 100 ఎంఎల్ మాత్రమే పాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఆవులు, గేదెలను బ్రీడబుల్ పాపులేషన్‌గా వ్యవహరిస్తారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో బ్రీడబుల్ పాపులేషన్ దాదాపు 2.75 లక్షలుగా ఉంది. ఇందులో 1.84 లక్షల ఆవులు, గేదెల నుంచి మాత్రమే పాల దిగుబడి ఉంది. ఆగస్టు నుంచి జనవరి వరకు రోజుకు సగటున 6 లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. పచ్చిమేత, నీరు పుష్కలంగా ఉన్నప్పుడు జిల్లాలో దాదాపు 10.50 లక్షల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఫిబ్రవరి నుంచి పాల ఉత్పత్తి తగ్గుతుంది. వేసవిలో పాల దిగుబడి 40–50 శాతానికి పైగా పడిపోతుంది. అంటే 6 లక్షల లీటర్ల పాలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి.

ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి దిగుమతి

జిల్లాలో వేసవి ప్రభావం వల్ల పాల ఉత్పత్తి తగ్గిపోవడంతో డెయిరీ నిర్వాహలు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పాలు దిగుమతి చేసుకుంటున్నారు. జిల్లాలోకి రోజూ 2.50 లక్షల లీటర్లకు పైగా పాలు దిగుమతి అవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో దాదాపు 12 లక్షల కుటుంబాలు ఉండగా.. దాదాపు 40 శాతం కుటుంబాలు లూజు పాలు వినియోగిస్తున్నాయి. 60 శాతం కుటుంబాలకు ప్యాకెట్ పాలే ఆధారం.

పాల పౌడితో టోన్డ్ మిల్క్

ఉత్పత్తి ఎక్కువగా ఉన్నప్పుడు డెయిరీల్లో పాల నుంచి వెన్న తీసి పాలపౌడి తయారు చేస్తారు. పాల కొరత ఉన్న సమయంలో పౌడిని ఉపయోగించి పాలు తయారు చేస్తారు. పాలపౌడితో టోన్డ్ మిల్క్ తయారవుతాయి. టోన్డ్ మిల్క్‌లో వెన్న 3 శాతం ఉంటుంది. గేదె పాలల్లో వెన్న 6.50 నుంచి 8 శాతం ఉంటుంది. ఆరు శాతంపైన ఉన్న వెన్నను తీసి 6 శాతం వెన్నతో గోల్డ్ మిల్క్ తయారు చేస్తారు. పాల పౌడిపాలల్లో వెన్న ఉండదు. 50 శాతం పాలపౌడి పాలు, మరో 50 శాతం 6 శాతం వెన్న ఉన్న పాలు కలిపితే మొత్తంగా పాలల్లో వెన్న మూడు శాతం ఉన్నట్లు అవుతుంది. వీటితో టోన్డ్ మిల్క్ ప్యాకెట్లు తయారు చేసి వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో లభ్యమవుతున్న టోన్డ్‌మిల్క్ పాలు ఇలా తయారు చేసినవేనని స్పష్టమవుతోంది.

ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- పాడిపశువుల్లో పాల ఉత్పత్తి తగ్గకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా దాణామృతం (టీఎంఆర్) సరఫరా చేస్తోంది.
- ఎండు, పచ్చి గడ్డి, దినుసులతో దాణామృతం తయారవుతుంది.
- పశుసంవర్ధకశాఖ కర్నూలు జిల్లాకు 400 టన్నుల టీఎంఆర్ మంజూరు చేయగా.. ఇప్పటి వరకు 50 టన్నులు పంపిణీ చేశారు.
- 2022–23లో 950 టన్నులు పంపిణీ చేసింది.
- దాణామృతం కిలో పూర్తి ధర రూ.15.80 కాగా.. సబ్సిడీ రూ.9.30. అంటే రైతులు రూ.6.50 చెల్లించాల్సి ఉంది.
- ఒక్కోరైతుకు 1,800 కిలోల దాణామృతం ఇస్తారు.
- 75 శాతం సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాలు కూడా సరఫరా చేస్తున్నారు.

పాల ఉత్పత్తి తగ్గకుండా దాణామృతం



వేసవిలో పాల ఉత్పత్తి కనీసం 30 శాతం వరకు తగ్గుతుంది. అందువల్ల ప్రభుత్వం సబ్సిడీపై దాణామృతం(టీఎంఆర్) సరఫరా చేస్తోంది. దీనిని టోటల్ మిక్స్‌డ్ రేషన్‌గా వ్యవహరిస్తారు. పాడిపశువులకు దాణామృతం ఇస్తే పాల ఉత్పత్తి మెరుగవుతుంది. జిల్లాలో 400 టన్నుల దాణామృతం సిద్ధంగా ఉంది. ఆర్‌బీకేల ద్వారా రైతులు ఆర్డర్ పెడితే సరఫరా చేస్తాం. వేసవిలో పశువులు నీటి ఎద్దడికి గురి కాకుండా గ్రామాల్లో నీటితొట్లు కూడా పెట్టాం. వీటిని గ్రామ పంచాయతీలు నీటితో నింపుతున్నాయి.

– డాక్టర్ రామచంద్రయ్య, డీఏహెచ్ఓ, కర్నూలు

శ్రీశైలం ముంపు బాధితులకు పరిహారం

- బాధితుల గుర్తింపు గ్రామసభలో స్పెషల్ కలెక్టర్ రాంప్రసాద్



శ్రీశైలం నీటిముంపు బాధితులతో మాట్లాడుతున్న స్పెషల్ కలెక్టర్ ఏవీ రాంప్రసాద్

జూపాడుబంగ్లా: శ్రీశైలం జలాశయం నిర్మాణంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు కోర్టు ద్వారా 4,500 మందికి నష్టపరిహారం మంజూరైనట్లు శ్రీశైలం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏవీ రాంప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ కె.మల్లికార్జున తెలిపారు. మంగళవారం జూపాడుబంగ్లా తహసీల్దార్ కార్యాలయం వద్ద నష్టపోయిన బాధితుల గుర్తింపు గ్రామసభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ కొత్తపల్లి, పాములపాడు, పగిడ్యాల, నందికొట్కూరు, కర్నూలు, ఆత్మకూరు మండలాల పరిధిలో 33 గ్రామాలకు చెందిన ప్రజలు శ్రీశైలం జలాశయంలో సర్వస్వం కోల్పోయినట్లు తెలిపారు. వారిలో కొంత మంది తమకు ఇచ్చే నష్టపరిహారం చాలదని అప్పట్లో కోర్టుకెళ్లారన్నారు. వారికి కోర్టు ద్వారా 2013లో నష్టపరిహారం మంజూరైందని, ఆ మొత్తాన్ని ప్రభుత్వం కోర్టు ఆధీనంలో ఉంచినట్లు తెలిపారు. ప్రస్తుతం కోర్టు ఉత్తర్వుల మేరకు నష్టపోయిన బాధితులు, వారి వారసులను గుర్తించి నష్టపరిహారం అందజేసే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 4,500 మందిలో ఇప్పటిదాకా 500 మందిని గుర్తించి నష్టపరిహారం అందజేసినట్లు వెల్లడించారు. మిగిలిన 4వేల మంది గుర్తింపు కోసం యత్నిస్తున్నట్లు తెలిపారు. బాధితుల వారసులు ఎవ్వరైనా ఉంటే వివరాలు సమర్పిస్తే గెజిట్‌లో పబ్లిష్‌చేసి నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లయ్యయాదవ్ పాల్గొన్నారు.

ఇంటెలిజెన్స్ డీఎస్పీగా బి.రాజకుమార్

కర్నూలు(న్యూటౌన్): జిల్లా హోంగార్డ్స్ డీఎస్పీ బి.రాజకుమార్‌ను ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ చేస్తూ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏఆర్, సివిల్ డీఎస్పీల బదిలీల్లో భాగంగా ఆయనను ఖాళీగా ఉన్న ఇంటెలిజెన్స్ డీఎస్పీ పోస్టులో నియమించారు.

మహిళల అభ్యున్నతికి కృషి



మహిళా మార్టులో వస్తువులను పరిశీలిస్తున్న మెప్మా ఎండీ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ భార్గవ్‌తేజ



పెద్దాసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్

- జగనన్న మహిళా మార్టు, ఆహా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో మెప్మా ఎండీ

కర్నూలు (టౌన్): మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహం అందిస్తోందని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం సాయంత్రం నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ్‌తేజతో కలిసి ఎండీ కర్నూలు నగరంలోని సి. క్యాంపు రైతుబజార్ పక్కన జగనన్న మహిళా మార్టును ప్రారంభించారు. పొదుపు సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన ఈ మార్టును, అలాగే అక్కడ ఏర్పాటు చేసిన వస్తువుల నాణ్యతను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎండీ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభ్యివృద్ధికి వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, సున్నా వడ్డీ రుణాలు అందజేస్తుందన్నారు. తర్వలో జిల్లాలోని ఇతర మున్సిపాల్టీల్లో జగనన్న మార్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆహా క్యాంటీన్ ప్రారంభం

స్థానిక కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వయం సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్‌ను ఎండీ విజయలక్ష్మి, కమిషనర్ భార్గవ్‌తేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ ఈ క్యాంటీన్ ద్వారా రోగులకు, వారి కుటుంబసభ్యులకు తక్కువ ధరలో ఇంటి భోజనాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మెప్మా పీడీ నాగశివలీల, ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర స్థాయి మిషన్ మేనేజర్లు ఆదినారాయణ, శ్రీనివాస్, రంగాచారి, చక్రపాణి, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ, వార్డు కార్పొరేటర్ షేక్ నీలోఫర్ తదితరులు పాల్గొన్నారు.





జగనన్న ఆణిముత్యాలు

పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు'లో భాగంగా మంగళవారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సీఎం నగదు పురస్కారంతో పాటు మెడల్, మెరిట్ సర్టిఫికెట్లతో సత్కరించారు. జిల్లాకు సంబంధించి పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన షేక్ మహమ్మద్ సమీర్, రెండో ర్యాంక్ సాధించిన దుర్గా ప్రసాద్ నాయక్ ఉన్నారు.

తెలుగు తమ్ముళ్ల మద్యం దందా

- అక్రమంగా కర్ణాటక మద్యం రవాణా
- పలుసార్లు పట్టుబడినా మారని తీరు
- తాజాగా తెలుగుయువత మండల అధ్యక్షుడు రిమాండ్‌కు తరలింపు



ఆర్‌ఎస్ రంగాపురం వద్ద సెబ్ పోలీసులకు పట్టుబడ్డ తెలుగుయువత అధికార ప్రతినిధి అభిలాష్‌రెడ్డి (ఫైల్)



యువ గళం పాదయాత్రలో నారా లోకేష్, ధర్మవరం సుబ్బారెడ్డితో బండారు రవి (ఫైల్)

డోన్: మద్యం అక్రమ రవాణాను టీడీపీ నాయకుల వదులుకోలేకపోతున్నారు. తరచుగా పోలీసులకు పట్టుబడుతున్నా వారి తీరు మారడం లేదు. ఇది ప్రస్తుతం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఈనెల 5వ తేదీన ప్యాపిలి పట్టణానికి చెందిన తెలుగు యువత అధికార ప్రతినిధి బోరెడ్డి అభిలాష్ రెడ్డి తన ఐదుగురు అనుచరులతో కలిసి బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం రైల్వే స్టేషన్ సమీపంలో అక్రమ మద్యంతో సెబ్ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా బండారు రవి తప్పించుకు పోయారు. గత ఏప్రిల్ నెలలో అనంతపురం జిల్లా మడకశిర పోలీసులకు కూడా అభిలాష్ రెడ్డి కారులో కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డాడు. ఇతనిపై సెబ్ పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు తరలించారు. బెయిల్‌పై తిరిగొచ్చి మళ్లీ అక్రమ మద్యం దందానే కొనసాగిస్తున్నాడు.

రిమాండ్‌కు తెలుగు యువత అధ్యక్షుడు

ఆర్ఎస్ రంగాపురం వద్ద సెబ్ పోలీసుల కళ్లు గప్పి ఈనెల 5వ తేదీన తప్పించుకుపోయిన బండారు రవి డోన్ మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇతను మంగళవారం సెబ్ పోలీసులకు పట్టుబడటంతో రిమాండ్‌కు తరలించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు తెలుగు తమ్ముళ్లు అక్రమ మద్యం వ్యాపారంలో కొనసాగుతుండటం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఐదేళ్ల క్రితం అప్పటి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేఈ ప్రతాప్‌తో పాటు అనేక మంది ఆ పార్టీ నాయకులు ఉడుములపాడు గ్రామంలో కల్తీ మద్యం తయారు కేంద్రాన్ని నిర్వహిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. చింత చచ్చినా పులుపు చావదనే చందంగా ఆ పార్టీ నాయకులు తమ పాత పద్ధతులను మానుకోక పోవడంపై స్థానిక ప్రజలు అసహించుకుంటున్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

- సకాలంలో పూర్తిచేస్తే మరిన్ని నిధులు విడుదలకు అవకాశం
- దిశ కమిటీ సమావేశంలో ఎంపీ పోచా
- వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి

నంద్యాల: కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ పోచా బ్రహ్మానంద రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ఆయన అధ్యక్షతన దిశ కమిటీ సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ శామూన్, ఆళ్లగడ్డ శాసనసభ్యులు బ్రిజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పోచా మాట్లాడుతూ 25 శాఖలకు సంబంధించి 43 పథకాల కింద మంజూరు చేసిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. దీని వల్ల ఆయా పథకాల కింద మరిన్ని పనులకు నిధులు తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. భూగర్భ డ్రైనేజీ పనులకు సంబంధించిన ప్రతిపాదనలను తనకు ఇవ్వాలని నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డిని ఆదేశించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వ పథకాల ఫలాలను ప్రజల దరికి చేర్చాలన్నారు. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పొలాలకు వెళ్లేందుకు రహదారులు నిర్మించాలని అధికారులకు సూచించారు. జలజీవన్ మిషన్ పనులు ప్యాకేజీ కింద టెండర్లు పిలవకుండా వ్యక్తిగత టెండర్లు నిర్వహించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికీ కుళాయి కనెక్షన్ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బనగానపల్లెలో ఈ పనులు బాగా జరిగినట్లు ఇటీవల కేంద్ర బృందం అభినందించినట్లు చెప్పారు. జిల్లాలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అందరికీ విద్యలో భాగంగా బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందేలా చూడాలన్నారు. సమావేశంలో డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వర్షం

దొర్నిపాడు: ఉమ్మడి కర్నూలు జిల్లాలో రుతుపవనాలు ప్రభావం చూపుతున్నాయి. మంగళవారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కల్లూరు, వెల్దుర్తి, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల తదితర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉండి రాత్రికి వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. రుతుపవనాల ప్రభావంతో వర్షాలు మొదలు కావడంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకుంటున్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముంది.



దొర్నిపాడులో భారీ వర్షం

దుకాణాలపై విస్తృత తనిఖీలు


దుకాణంలో మందుల నాణ్యతను పరిశీలిస్తున్న ఏడీఏ రాజశేఖర్ బృందం

నంద్యాల (సెంట్రల్): రెండ్రోజులుగా జిల్లా కేంద్రంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలపై వ్యవసాయాధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం నంద్యాల ఏడీఏ రాజశేఖర్, వ్యవసాయాధికారి ప్రసాద్‌తో కలిసి దుకాణాల్లో స్టాక్‌బోర్డులు, రిజిస్టర్లలో నిల్వ వివరాల్ని పరిశీలించారు. సుదర్శన్ ట్రేడర్స్, లక్ష్మీవెంకటపద్మావతి ట్రేడర్స్, జగదీశ్వర సీడ్స్, మహాలక్ష్మి సీడ్స్, స్రిష్టి సీడ్స్‌లో తనిఖీలు చేశారు. లక్ష్మీవెంకటపద్మావతి ట్రేడర్స్‌లో అనుమతిలేని రూ.41,648 విలువ చేసే 24.75 లీటర్ల బయో స్టిమ్యులెంట్, జగదీశ్వర సీడ్స్‌లో రూ.2,41,000 వరి విత్తనాల విక్రయాల్ని నిలిపేశారు. నివేదికను జిల్లా వ్యవసాయ కార్యాలయానికి అందజేయనున్నట్లు ఏడీఏ తెలిపారు. కార్యక్రమంలో విస్తరణాధికారి మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

భార్యాభర్తలకు పాము కాటు

- భార్య మృతి..కోలుకుంటున్న భర్త

సి.బెళగల్: రాత్రి మిద్దెపై నిద్రిస్తున్న భార్యాభర్తలను పాము కాటు వేయడంతో భార్య మృతి చెందగా, భర్త ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని గుండ్రేవుల గ్రామంలోని పాత బీసీ కాలనీలో నివాసముంటున్న గొల్ల చిన్న భాస్కర్, లక్ష్మి (38) దంపతులు సోమవారం రాత్రి భోజనం అనంతరం మిద్దెపై నిద్రకు ఉపక్రమించారు. రాత్రి 11 గంటల అనంతరం గొల్ల చిన్న భాస్కర్‌ను పాము కాటువేయడంతో విదిల్చి పడేయగా పక్కనే ఉన్న లక్ష్మి కాలికి కాటు వేసింది. ఆమె కాలిని వదల కుండా పట్టుకోవడంతో ఇద్దరూ కలిసి పామును తొక్కి చంపేశారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువుల సాయంతో వెంటనే కర్నూలు పెద్దాస్పత్రికి వెళ్లారు. చికిత్స పొందుతూ కోలుకోలేని లక్ష్మి మృతిచెందగా చిన్న భాస్కర్ కోలుకుంటున్నాడు. లక్ష్మి మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.


మృతి చెందిన లక్ష్మి

THE DISTRICT CO-OPERATIVE CENTRAL BANK LTD
Door No. 46-1-C, Budhawarpeta, Opp: Govt. Regional Eye Hospital, KURNOOL - 518002
E.Mail : ceo_krnl@kurnooldccb.com Fax No. 08518-255510
ది జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి.,
ఇంటి నెం. 46-1-సి, బుధవారపేట, ప్రభుత్వ కంటి హాస్పిటల్ ఎదురుగా, కర్నూలు - 518 002.

ఖాతాదారులకు విజ్ఞప్తి

2 సంవత్సరములకు పైబడి మా బ్యాంకు బ్రాంచీలలో లావాదేవీలు జరుపని, సేవింగ్స్, కరెంట్, రైతు ఖాతాలు, అమ్మఒడి, యంగ్ ఛాంపియన్ ఖాతాలు మరియు వివిధ సహకార సంఘాల ఖాతాల వివరములు "www.kurnooldccb.com" వెబ్‌సైట్ నందు పొందు పరచడమైనది. కావున ఖాతాదారులు 15 రోజులలోపు కె.వై.సి. పత్రములు సమర్పించి అకౌంటును యాక్టివేట్ చేసుకొనవలెనని మనవి.

తేది: 20.06.2023 సం/- పి.రామాంజనేయులు, ముఖ్య కార్యనిర్వహణాధికారి

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్ / బ్రాంచి): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.22/1223/ఎ-1, 2వ అంతస్తు, నెల్లూరు-524003. ఆంధ్రప్రదేశ్.
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, జిగాప్లెక్స్, ఎన్.పి.సి-1, టీటీసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్డు, ఐరోలి, నవీ ముంబాయి-100708.
నమోదిత కార్యాలయం : "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా గార్డెన్, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 సబ్ రూల్ (6) కు నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనతలోకి తీసుకోబడినది. అది లోన్ నెం.919030007408063 లో మెస్సర్స్ శ్రీ సాయి వెంకటేశ్వర సీడ్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ గంగుల వెంకట రెడ్డి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం 13.01.2022 నాటికి రూ.1,11,78,232/- (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల డెబ్బై ఎనిమిది వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) తో పాటు భవిష్య వడ్డీ మరియు వ్యయాలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" స్థితిలో తేది.27.07.2023 న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(ల)కు మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. అవసరమైన వివరాల కొరకు జతపరిచిన వేలం షెడ్యూలును చూడగలరు.

తెలిసిన తాకట్టు ఋణభారాలు (ఏవేని)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	ఆస్తి ఐటమ్ నెం.1 : రిజర్వు ధర : రూ.35,43,000/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల నలభై మూడు వేల రూపాయలు మాత్రమే) ఆస్తి ఐటమ్ నెం.2 : రిజర్వు ధర : రూ.20,27,000/- (అక్షరాల ఇరవై లక్షల ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) ఆస్తి ఐటమ్ నెం.3 : రిజర్వు ధర : రూ.34,82,089/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ఎనభై రెండు వేల ఎనభై రెండు వేల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)
బయానా ధర (రూ.లో)	ఆస్తి ఐటమ్ నెం.1 : ధరావత్తు : రూ.3,54,300/- (అక్షరాల మూడు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల రూపాయలు మాత్రమే) ఆస్తి ఐటమ్ నెం.2 : ధరావత్తు : రూ.2,02,700/- (అక్షరాల రెండు లక్షల రెండు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) ఆస్తి ఐటమ్ నెం.3 : ధరావత్తు : రూ.3,48,209/- (అక్షరాల మూడు లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) ఆంధ్రప్రదేశ్ వద్ద 'Axis bank ltd. పేరున DD/PO ద్వారా చెల్లించవలెను.
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)
బయానాతో పాటు బిడ్లు / టెండరు దాఖలుకు చివరి తేది, సమయం మరియు ప్రదేశం	తేది.26.07.2023 న సా॥ 04.00 గం॥ల వరకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.22/1223/ఎ-1, 2వ అంతస్తు, నెల్లూరు-524003 వద్ద శ్రీ సాయి వరగంటి గారికి అడ్రస్ చేయవలెను.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	తేది.27.07.2023 న ఉ॥11.00 గం.లు మరియు మ॥ 12.00 గం॥ల మధ్య ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొదలైనవి కలిగిన ఇ-వేలం డాక్యుమెంట్లు పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో లభ్యమగును.

తనఖా ఉంచిన ఆస్తుల వివరములు : ఐటమ్ నెం.1 : కర్నూలు జిల్లా, నంద్యాల వద్ద గల సర్వే నెం.2306 పైకి, 2306/1 పైకి మరియు 2306/6 పైకి నందు 79 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి నందు అవిభాజ్యమైన వాటాతో ఉన్న ప్లింత్ ఏరియా 2050 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో కలిపి) తో గల షెడ్యూల్-ఏ ఆస్తిలోని నిర్మించబడిన "శిల్పా రెయిన్‌బో టవర్స్" యొక్క నాల్గవ అంతస్తులోని (ఎగ్జిక్యూటివ్ టవర్‌లోని ఫ్లాట్ నెం. ఇ-6 (బ్రోచర్ ప్రకారం) ఫ్లాట్ నెం.423 తో కలదు. (శ్రీ జి. వెంకట రెడ్డి గారి పేరున ఉన్న దస్తావేజు నెం.8451/2011 తేది.13.10.2011, నంద్యాల యొక్క ఎస్.ఆర్.ఓ ప్రకారం) ఫ్లాట్ నెం.423 యొక్క హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : మెట్లు & ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

ఐటమ్ నెం.2 : కర్నూలు జిల్లా, నంద్యాల మున్సిపాలిటీ యొక్క పరిధిలోని సర్వే నెం.లు.434/14, 434/11, 434/12 & 434/9 లోని నూనపల్లి గ్రామం నందు 53.71 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి నందు అవిభాజ్యమైన వాటాతో ఉన్న ప్లింత్ ఏరియా 1008 చ॥అ॥లులోని "సంస్కృతి నంది" అపార్ట్‌మెంట్స్‌లోని మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం.106 తో కలదు. (శ్రీ జి. వెంకట రెడ్డి గారి పేరున ఉన్న దస్తావేజు నెం. 1721/2012 తేది.19.03.2012, నంద్యాల యొక్క ఎస్.ఆర్.ఓ ప్రకారం) ఫ్లాట్ నెం.106 యొక్క హద్దులు : తూర్పు : కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.

ఐటమ్ నెం.3 : కర్నూలు జిల్లా, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, విఠల్ నగర్ వద్ద గల ప్లాట్ నెం.6, 7 & 8 లోని డి.నెం.40-480బి దగ్గర, కర్నూలు సిటీ లోని, సర్వే నెం.98/1ఎ వద్ద గల "తేజ డీలక్స్" అను పేరుతో గల మల్టీ స్టోరెడ్ భవనంలోని ప్లింత్ ఏరియా 865 చ॥అ॥లుతో గల 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం.402 తో కలదు. (శ్రీ జి. వెంకట రెడ్డి గారి పేరున ఉన్న దస్తావేజు నెం.1226/2004 తేది.06.02.2024, కర్నూలు యొక్క ఎస్.ఆర్.ఓ ప్రకారం) ఫ్లాట్ నెం.402 యొక్క హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఓపెన్ టు స్కై, పడమర : మెట్లు & ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం.5, దక్షిణం : 6 అ॥ల కారిడార్.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retail లో మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/S C1 India Private Limited వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com లో ఏర్పాటు చేసిన లింక్‌ను చూడండి.
బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s.C1 India Private Limited వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.
ఏదేని ఇతర సహాయం కొరకు కాగోరు బిడ్డర్లు బ్యాంక్ అధీకృత అధికారి మరియు లీగల్ మేనేజర్ అయిన యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, శ్రీ సాయి వరగంటి, డి.నెం.22/1223/ఎ-1, 2వ అంతస్తు, నెల్లూరు-524003 (మొబైల్ నెం. + 91-90144 56781, ఇ-మెయిల్ : varaganti.kumar@axisbank.com) వారిని కార్యాలయ పని వేళలో ఉ॥ 9.30 ని॥ల నుండి సా॥ 4.00 గం॥ల లోపు సంప్రదించగలరు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 లోని రూల్ 8 సబ్ రూల్ (6) క్రింద ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదారులకు ఈ నోటీసు 30 రోజుల నోటీసుగా పరిగణించబడును

తేది : 20.06.2023 ప్రదేశము : నెల్లూరు సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

యోగాతో ఆరోగ్య భాగ్యం

- యోగా పట్ల ఆసక్తి చూపుతున్న ప్రజలు
- పెరిగిన యోగా శిక్షణ కేంద్రాలు
- జిల్లాలో 300కు పైగా కేంద్రాల్లో శిక్షణ
- యోగాతో దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ
- వెన్ను, కీళ్ల వ్యాధులకు ఉపశమనం
- నేడు ప్రపంచ యోగా దినోత్సవం


యోగా శిక్షణ అభ్యసిస్తున్న పిల్లలు(ఫైల్)

కర్నూలు(హాస్పిటల్): ప్రపంచానికి భారత దేశం అందించిన అద్భుతాల్లో యోగా ఒకటి. మనిషి మానసిక ప్రశాంతతకు, శారీరక దారుఢ్యానికి, ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుంది. మనస్సును, శరీరాన్ని ఏకం చేసి ఆధ్యాత్మిక తదాత్మ్యం అందించేదే యోగా. భారత దేశంలో వేదకాలం నుంచే యోగా ఉందని ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి. 2014 సెప్టెంబర్ 27న అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రతిపాదనను మన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టి దానికి 193 దేశాల మద్దతు లభించడంతో అప్పటి నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏటా జూన్ 21న నిర్వహిస్తున్నారు. ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం ఉండే రోజు కూడా ఇదే.

జిల్లావాసుల్లో కొన్నేళ్లుగా యోగాపై మక్కువ పెరిగింది. గతంలో కేవలం జిల్లా కేంద్రంలో ఒక్కటి రెండు, మూడు సంస్థలు యోగ శిక్షణా కేంద్రాలు ఉండేవి. ఇప్పుడు ఆ సంఖ్య వందల్లోకి చేరింది. యోగా విద్య ద్వారా లబ్ధిపొందిన వారు ఇతరులకు ప్రయోజనాలు చెప్పి ఒప్పిస్తున్నారు. ఇలా ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే 70కి పైగా యోగా శిక్షణా కేంద్రాలు ఉండగా నంద్యాల, ఆదోని, పత్తికొండ, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, శ్రీశైలం, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్ వంటి నియోజకవర్గ కేంద్రాల్లోనూ మరో 230లకు పైగా యోగా శిక్షణా కేంద్రాలు వెలిశాయి.

క్రమశిక్షణతో కూడిన జీవనం

యోగా శిక్షణకు వెళ్లేవారిలో క్రమశిక్షణతో కూడిన జీవితం అలవడుతోంది. రోజూ క్రమం తప్పకుండా తెల్లవారుజామునే నిద్రలేవడం, గంటన్నర పాటు యోగాసనాలు వేయడంతో వారి దినచర్య ప్రారంభిస్తున్నారు. ఆధునిక జీవితంలో చాలా మంది శారీరక వ్యాయామం లేక, సీట్లకే పరిమితమైన ఉద్యోగాలు చేస్తూ స్థూలకాయులైపోతున్నారు. దీనికితోడు కల్తీ ఆహారం, జంక్, ఫాస్ట్‌ఫుడ్‌లు శరీరాన్ని నాశనం చేస్తున్నాయి. వీటి ద్వారా వచ్చే రోగాలను తగ్గించుకునేందుకు వైద్యులు చుట్టూ తిరుగుతూ వేలరూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు. కానీ ఎలాంటి ఖర్చులేని యోగాసనాలు ఓ గంట పాటు వేయడం వల్ల రోగాలు తగ్గుముఖం పట్టి, రోజంతా ఉల్లాసంగా ఉండటమే గాక అధిక శ్రమతో ఎక్కువ పనిచేసుకుని, జీవితంలో మరింత అభివృద్ధిని సాధించవచ్చని యోగాశిక్షకులు చెబుతున్నారు.

దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ

బీపీ, షుగర్, థైరాయిడ్ గుండెజబ్బులు, ఆస్తమా, గ్యాస్ట్రబుల్, సయాటికా, సర్వికల్ స్పెయిన్, వెన్నునొప్పి, మోకాళ్లనొప్పులు, మలబద్ధకం, స్థూలకాయం వంటి సమస్యలన్నింటికీ యోగాతో చెక్ పెట్టవచ్చని యోగా గురువులు చెబుతున్నారు. యోగాసనాలు, ప్రాణాయామం చేస్తూ ఆహారవిహారాల్లో నియంత్రణ పాటించే వారు నిత్యం ఆరోగ్యంగా ఉంటారని వారు పేర్కొంటున్నారు. అయితే పుస్తకాలు, ఆన్‌లైన్‌లో చూసి యోగాభ్యాసం మొదలుపెట్టకుండా ముందుగా శిక్షకుల వద్ద శిక్షణ పొందిన తర్వాతే యోగాసనాలు వేయడం మంచిదని వారు చెబుతున్నారు.

మానసిక ప్రశాంతత



నేను 11 ఏళ్లుగా కర్నూలువాసులకు ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నాను. ఇప్పటి వరకు కొన్ని వేల మందికి స్థానిక మెడికల్ కాలేజీ మైదానంలోని శ్రీనీలకంఠేశ్వర ఆలయం వద్ద శిక్షణ ఇచ్చాను. 8 ఏళ్ల నుంచి 70 ఏళ్ల వృద్ధుల వరకు నా వద్ద యోగా అభ్యసిస్తున్నారు. యోగా ఒక సంజీవని అని చెప్పవచ్చు. డయాబెటీస్, బీపీ, మైగ్రేన్, అన్ని రకాల వెన్నునొప్పులు, సయాటికా, ఉదర సమస్యలు, జీర్ణకోశవ్యాధులకు చక్కటి పరిష్కారం యోగాలో లభిస్తుంది. మానసిక ప్రశాంతతకు, శారీరక దారుఢ్యానికి యోగా ఎంతో ఉపకరిస్తుంది.

– ఎల్.నాగేష్ గౌడ్, యోగా ట్రైనర్, కర్నూలు

యోగాతో చాలా ఉపయోగాలు



యోగాతో చాలా ఉపయోగాలున్నాయి. నేను 2011లో ఆత్మకూరు ఫ్లైయింగ్ స్క్వాడ్ డీఎఫ్ఓగా పనిచేస్తున్నప్పుడు ఉద్యోగ రీత్యా రోజుకు 10 నుంచి 15 గంటలు పనిచేసేవాన్ని. క్షేత్రస్థాయి తనిఖీల్లో పాల్గొనడం వల్ల విపరీతమైన వెన్నునొప్పి వచ్చింది. కూర్చోలేను, నిలబడలేను. జీవితమంటే విసుగు పుట్టింది. అలాంటి సందర్భంలో కర్నూలులోని పతంజలి యోగా సెంటర్‌లో చేరి యోగాసనాలు ప్రాక్టీస్ చేశాను. దీంతో నా వెన్నునొప్పి పూర్తిగా తగ్గిపోయింది.

– కె.ఖాదర్‌బాషా, కర్నూలు

గుండె ఆరోగ్యంగా ఉంటుంది



జీవనశైలిలో మార్పులు, చెడు ఆహారఅలవాట్లు, ఒత్తిడి, నిద్రలేమి, వాతావరణ కాలుష్యం కారణంగా చాలా మంది గుండె సమస్యలతో బాధపడుతున్నారు. యువకులు సైతం హార్ట్ ఫెయిల్యూర్ బారిన పడుతున్నారు. సరైన వ్యాయామం, విశ్రాంతితో పాటు మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఇందుకోసం వీరభద్రాసనం, శీర్షసనం, హలాసనం, భుజంగాసనం లాంటి ఆసనాలు ఉపయోగపడతాయి.

– అర్షద్, ఫిజియోథెరపిస్ట్, కర్నూలు

జూన్ 10 నుంచి హౌస్ వైరింగ్‌పై ఉచిత శిక్షణ

కర్నూలు(అగ్రికల్చర్): కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రామీణ ప్రాంత యువతకు హౌస్ వైరింగ్(ఎలక్ట్రీషియన్)లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ బి.శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల శిక్షణ జూలై 10 నుంచి మొదలవుతుందని, ఉచిత హాస్టల్, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన యువకులు నాలుగు ఫొటోలు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతాతో పాటు విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 63044 91236 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి


మృతిచెందిన జగదీశ్

వెల్దుర్తి: మండల పరిధిలోని ఎల్ నగరం గ్రామానికి చెందిన వడ్డె జగదీశ్ (22) మంగళవారం తన ఇంట్లో విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. జగదీష్ మెడ వద్ద చిన్న గడ్డ తదితర పరిస్థితుల దృష్ట్యా కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొంది సోమవారం ఇంటికి చేరుకున్నాడు. వచ్చేటప్పుడు తన ఇంటి దేవుని గదిలో బల్బు లేనిది గుర్తు తెచ్చుకుని బల్బు కొనుక్కు వచ్చాడు. ఇంటికి చేరిన వెంటనే దేవుని గదిలో బల్బు మార్చబోయి విద్యుదాఘాతానికి గురై స్పృహ తప్పిపడిపోయాడు. కుటుంబ సభ్యులు, బంధువులు వెల్దుర్తి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు విచారిస్తున్నారు.

గుర్తు తెలియని మహిళ ఆత్మహత్య


మృతి చెందిన మహిళ

ఆదోని సెంట్రల్: గూడ్స్ రైలు కింద పడి గుర్తు తెలియని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పట్టణంలో మంగళవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. రైల్వే ఎస్ఐ రామస్వామి తెలిపిన వివరాలు.. మహిళ మృతదేహం పడి ఉందనే సమాచారంతో అక్కడికి వెళ్లి పరిశీలించగా ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు. దాదాపు 40 ఏళ్ల మహిళకు కుడి చెంప, ఎడమ గడ్డం కింద, నుదుటిపై చుక్క లాంటి పచ్చబొట్లు ఉన్నాయన్నారు. మహిళను గుర్తు పట్టగలిగిన వారు రైల్వే పోలీసులను సంప్రదించాలన్నారు.

పార్టీని బలోపేతం చేద్దాం


మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

పత్తికొండ రూరల్: భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సూచించారు. మంగళవారం స్థానిక గోపాల్‌ప్లాజాలో సీపీఐ జిల్లా స్థాయి సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ముందుగా సీపీఐ సీనియర్ నాయకుడు భీమలింగప్ప పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన నరేంద్రమోదీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్శులు మునెప్ప, రసూల్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు నబిరసూల్, రాజాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

- మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీనివాసరావు


నిందితుడిని అరెస్టు చూపిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

నందికొట్కూరు: వివాహేతర సంబంధం మహిళ ప్రాణాలను బలిగొంది. ఈనెల 17న పట్టణంలో మారుతీనగర్‌లో చోటుచేసుకున్న మహిళ హత్యలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి కటకటాలకు పంపారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ విజయభాస్కర్‌తో కలిసి డీఎస్పీ శ్రీనివాసరావు విలేకరులకు వివరాలు వెల్లడించారు. కొత్తపల్లి మండలం ఎర్రమఠం గ్రామానికి చెందిన గుర్రం రాములమ్మకు 20 ఏళ్ల క్రితం పగిడ్యాలకు చెందిన బాలయ్యతో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మనస్పర్థల కారణంగా ఎనిమిదేళ్ల క్రితం భర్తతో విడిపోయి మారుతీనగర్‌లో నివాసముంటూ ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో మాధవరం వెంకటేశ్వర్లుతో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. దీంతో అతడు తరచూ మారుతీనగర్‌లోని ఆమె ఇంటికి వచ్చిపోయేవాడు. కాగా ఈ మధ్య కాలంలో అతని ప్రవర్తన నచ్చక ఇంటికి రానివ్వకపోవడంతో కక్ష పెంచుకున్నాడు. ఈనెల 17న ఉదయం 10 గంటలకు ఇంట్లోకి వెళ్లి దుస్తుల దుకాణంలో పని మానేయాలని, వేరే వాళ్లతో మాట్లాడొద్దని వాదనకు దిగాడు. ఈక్రమంలో మాటామాటా పెరిగి వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతు కోసి మెడలోని బంగారు గొలుసు తీసుకుని పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మాధవరం వెంకటేశ్వర్లు తరచూ ఇంటికి వచ్చిపోతూ ఉండేవాడని స్థానికుల నుంచి సమాచారం తెలుసుకుని అతడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా నేరం అంగీకరించాడు. దీంతో అతడిని అరెస్ట్ చేసి హత్యకు ఉపయోగించిన కత్తి, బంగారు గొలుసు, దుస్తులు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో ఎస్ఐ ఎన్వీ రమణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

- స్నేహితులే కొట్టి చంపారని కుటుంబ సభ్యుల ఫిర్యాదు


శంకర్ (ఫైల్)


మాట్లాడుతున్న మృతుడి కుమార్తెలు, కుమారుడు

ఆదోని అర్బన్: దాడిలో గాయపడి కర్నూలు పెద్దాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆటో డ్రైవర్ శంకర్(40) కోలుకోలేక మంగళవారం మృతిచెందాడు. ఈనెల 19న శంకర్‌తో పాటు మరో నలుగురు స్నేహితులు కోసిగి మండలం కందుకూరు రామలింగడు, ఆదోని జగన్నాథరెడ్డి, జయరామరెడ్డి, ఆటో రామకృష్ణ కలిసి ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు సమీపంలో మద్యం తాగారు. ఈక్రమంలో ఘర్షన పడ్డారు. అక్కడి నుంచి ఎమ్మిగనూరు బైపాస్ వద్దకు చేరుకున్నారు. రామలింగడు కర్రతో శంకర్‌పై దాడి చేయడంతో అపస్మారకస్థితికి చేరాడు. స్థానికులు గమనించి ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తీసుకెళ్లగా అక్కడ కోలుకోలేక మృతిచెందాడు. రామలింగడు, జగన్నాథరెడ్డి, జయరామరెడ్డి, రామకృష్ణలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకుని గర్షణకు కారణాలపై విచారిస్తున్నామని త్రీటౌన్ సీఐ నరసింహరాజు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు కుమార్తెలు ఉష, శిరీషా, పూజ, వైష్ణవి, అంబిక, కుమారుడు క్రిష్ణ ఉన్నారు. 'మా నాన్న ఆటో నడిపేవాడు. అమ్మ ఇళ్లల్లో పనిచేస్తుంది. మా నాన్నను ఆయన స్నేహితులే చంపేశారు. వారిని కఠినంగా శిక్షించాలి' అని రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

- TYPE WRITING & SHORT HAND (STENO) TELUGU & ENGLISH నేర్పించబడును. సంప్ర: N.R. పేట, కర్నూలు. సెల్: 80080 23883, 81796 44058 [L-799206]

DISTANCE DEGREE & PG

- Degree: B.Com- CA, BBA, BA, BCA, B.Sc, B.Com BLiSc, PG, MA, MBA, MCA, MSC, M.Com MSW, MLiSc. Sri Vijayadurga Degree College, Kurnool : Contact 90306 28410, 93937 28410 [L-799078]

HOME TUITIONS

- 6th – 10th క్లాస్ సైన్స్, మ్యాథ్స్, హోం ట్యూషన్స్ అన్ని పోటీ పరీక్షలకు అర్థమాటిక్, రీజనింగ్, GK కరెంట్ అఫైర్స్ IAS Aspirant చేత చెప్పబడును. 87905 57507, 89191 33867 [L-799090]

PARAMEDICAL

- B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1444]

B.Tech / B.Pharm

- AP EAPCET క్వాలిఫై కాకపోయినా / సెట్ రాయకున్నా కాలేజ్ ఫీజు లేదు. ఓన్లీ హాస్టల్ ఫీజుతో B.Tech (ఏదీ బ్రాంచ్), బి-ఫార్మసి చదివే అవకాశం. సంప్ర : జి. మురళీ, 9030661651, ATP. [A-776720]

REAL ESTATE

PLOT FOR SALE

- కర్నూలు – బాలాజీనగర్ పోస్టాఫీస్ రోడ్‌లో ఉత్తరం/పడమర ఫేస్ గల 4 1/2 సెంట్ల కార్నర్ ప్లాటు అమ్మబడును. సంప్రదించండి: 84990 27486 [L-799095]

- ఓర్వకల్లు–శకునాల సోలార్ పార్క్ ప్రక్కన, 30x40 (2.75 సెంట్లు) ప్లాటు కేవలం 3 లక్షలు మాత్రమే. కంతుల సౌకర్యం కలదు. సంప్ర: నితిక డెవలపర్స్, 98884 24222 [L-799079]

SERVICES

- ఫ్రాంచైజ్ ఆఫర్ : మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి జిల్లాల వారీగా ఫ్రాంచైజ్ ఇవ్వబడును. Mega Group Manpower & Security. Cell : 70326 10569, 70931 25169. [NA-5711]

WANTED

- కర్నూలు, నంద్యాల జిల్లాలో గల ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్, జీతం: 10,000/- & రిసెప్షనిస్ట్, జీతం: 7000/- కావలెను. సంప్ర: 96180 87999 [L-799221]
- Wanted Experienced Physical Education Teacher. Cont: Vijetha High School, Near Krishna Nagar, ITC Kurnool-2, Cell: 94921 98651 [L-799225]
- కొత్తగా ప్రారంభించిన మా బ్రాంచిలో పని చేయుటకు 39 స్త్రీ/పులు కావలెను. జీ:14 వేలు+DA 6 వేలు+ బోనస్+ భోజనం. అ: 7-డిగ్రీ, ITI, డిప్లొమా, కల్లూరు రోడ్, కర్నూలు. 95502 50229 [L-799224]
- ప్రముఖ ఇన్సూరెన్సు కంపెనీ నందు పని చేయుటకు అడ్వైజర్లు కావలెను. వయసు 40 సం॥ పైన, అర్హత: 10th ఆపైన, రిటైర్డు ఉద్యోగులకు వ్యాపారస్తులకు, ప్రాధాన్యం ఇవ్వబడును.సెల్ :95028 53505 [L-799086]
- Breakthrough English స్కూలు శ్రీనగర్, కర్నూలు నందు ప్రైమరీ, హైస్కూల్‌లో ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ బోధించుటకు లేడి టీచర్లు, పి.ఇ.టి & పనిచేయుటకు వాచ్‌మెన్లు, డ్రైవర్లు కావలెను. సంప్ర: 85007 79895, 83743 37750 [L-799087]
- ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం 14-20K, వసతి + భోజనం, VJA ✆ 91608 35559, 78158 35561 [B-183]
- VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీ/పు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్‌బాయ్స్, నర్సులు, వంటవారు.RMP. Dr. Q:5th- Degree, 10-30 వేలు జీతం, భోజనం+రూం ఫ్రీ, Hyd. 7993583999 [HA-308]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18K. ఏజెంట్ కమిషన్ 6K. Ph: 9640258899 [H-793444]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
94909 94349
94412 10725

ప్రియురాలికి చీరను తీసుకెళ్లి శవమయ్యాడు!

- గొంతుకు క్లచ్ వైర్ బిగించి దారుణహత్య


రాము గొంతుకు క్లచ్‌వైర్ బిగించి బండ రాయితో బాదిన దృశ్యం, (ఇన్‌సెట్) రాము(ఫైల్)


మృతుని భార్య మాధవితో వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ సుధాకర్‌రెడ్డి.

జూపాడుబంగ్లా: స్థానిక భాస్కరాపురం వంతెన వద్ద ప్రాతకోట గ్రామానికి చెందిన రామకిషోర్ అలియాస్ రాము అలియాస్ వెంకటన్న(42) దారుణ హత్యకు గురయ్యాడు. ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకోగా.. మంగళవారం ఉదయం అటుగా వెళ్లిన స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఓ మహిళకు చీరను తీసుకెళ్తున్న క్రమంలో చోటు చేసుకున్న ఘటన వివరాలు పోలీసులు, మృతుని భార్య మాధవి తెలిపిన మేరకు ఇలా.. పగిడ్యాల మండలం కిందిప్రాతకోట గ్రామానికి చెందిన రాము పైప్రాతకోట గ్రామంలోని లక్ష్మన్న మెడికల్ షాపులో పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య మాధవి, కొడుకు శరత్‌చంద్ర(9) ఉన్నారు. భార్య ఇంటివద్ద చీరల వ్యాపారం చేస్తుండగా.. మృతుడు మెడికల్ షాపు నిర్వహిస్తున్నాడు. ఉదయం ఇంటివద్ద మెడికల్ దుకాణం నిర్వహిస్తూ.. రాత్రి లక్ష్మన్నకు చెందిన మరో మెడికల్ దుకాణంలో పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి 7.30గంటల ప్రాంతంలో బయటకు వెళ్తున్నట్లు యజమాని లక్ష్మన్నకు చెప్పిన రాము నేరుగా ఇంటికి చేరుకున్నాడు.

ఐదు చీరలు ప్యాక్ చేయించుకొని..

ఇంటికి చేరుకున్న రాము స్నానం చేసి కొనుగోలుకు చీరలు తెమ్మన్నారని, ఐదింటిని ప్యాక్ చేయాలని భార్యకు తెలిపాడు. చీరల ఫొటోలు వాట్సాప్‌లో పంపుతానని చెప్పినా వినిపించుకోకుండా ప్యాక్ చేయించుకున్నాడు. ఇంటి వద్ద చీరలు కొనటానికి ఎవరైనా వస్తే.. వాళ్ల ఇంటికి ఇవ్వొద్దని చెప్పే భర్త ఇలా చేస్తున్నాడేంటని అప్పుడే అనుమానపడినట్లు భార్య తెలిపింది. ఆ తర్వాత తన ద్విచక్ర వాహనం(ఏపీ21 పీ4560)పై సొంత మెడికల్ షాపుకు చేరుకున్నాడు.

అక్కడ నాలుగు చీరలు పెట్టి మరో చీరను బైక్ ట్యాంకు కవర్‌లో పెట్టుకొని 8గంటల ప్రాంతంలో బయటకు వెళ్లాడు. 8.30గంటల ప్రాంతంలో భార్య ఫోన్ చేయగా.. మెడికల్ షాపులోనే ఉన్నట్లు చెప్పాడు. 9.30గంటల ప్రాంతంలో మరోసారి ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ వచ్చినట్లు భార్య చెబుతోంది.


ఘటనా స్థలంలో మృతుని బైక్

ఓ మహిళతో తరచూ ఫోన్

రాము తరచూ ఓ మహిళతో ఫోన్‌లో మాట్లడుతున్నట్లు భార్య చెబుతోంది. ఎవరని అడిగితే మందుల కోసం వచ్చిన వాళ్లని చెప్పేవాడంది. ఆ మహిళ ఫోన్ రాగానే ఇంట్లోంచి మిద్దెపైకి, లేదా బయటకు వెళ్లేవాడని వాపోయింది. తనను మాత్రం ఇంట్లోంచి బయటకు రానిచ్చేవాడు కాదని.. ఆర్థిక విషయాలను కూడా ఎప్పుడూ చెప్పలేదని తెలిపింది. అయితే భార్య చెప్పిన వివరాల మేరకు హత్యకు అక్రమ సంబంధం కూడా కారణం కావచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆర్థిక లావాదేవీల కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఎండగా ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు, నందికొట్కూరు రూరల్ సీఐ సుధాకర్‌రెడ్డి, జూపాడుబంగ్లా ఎస్ఐ వెంకటసుబ్బయ్య, ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున, బ్రాహ్మణకొట్కూరు ఎస్ఐ ఓబులేసు ఘటనా స్థలిని పరిశీలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పథకం ప్రకారమే జరిగిందా?

చీరను తీసుకొని బైక్‌పై భాస్కరాపురం బ్రిడ్జి సమీపంలోకి రాగానే ఎవరో అతని బైక్‌ను నిలువరించగా రోడ్డు పక్కన నిలిపినట్లు ఘటనా స్థలాన్ని పరిశీలిస్తే తెలుస్తోంది. పథకం ప్రకారం కొందరు వ్యక్తులు అక్కడ ఘర్షణ పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ సమయంలోనే బైక్ క్లచ్ వైర్‌ను వెనుక నుంచి రాము మెడకు బిగించి ఊపిరి ఆడకుండా చేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత అక్కడే ఉన్న రాళ్లతో ముఖం ఛిద్రం చేశారు. పెనుగులాటలో అతని బూట్లు సమీప కంపచెట్లలో పడినట్లు పోలీసులు గుర్తించారు. మృతుడు ఉపయోగించిన సెల్‌ఫోన్ కూడా లభించలేదని సమాచారం.